
# యేసు ఒక వ్యక్తిని స్వస్థపర్చి, ఆ విషయం చెప్పడానికి అతన్ని ఇంటికి పంపించాడు

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, నిన్ను గూర్చి ఇతరులకు సులభంగా అర్థమయ్యే విధానంలో చెప్పడానికి ఈ అధ్యయనం పిల్లలకు మరియు వారి టీచర్లకు సహాయపడేలాచేయి."


క్రింద ఇవ్వబడిన వాటిలో పిల్లల అవసరాలకు మరియు వారి వయసులకు తగిన అభ్యాస క్రియలను ఎన్నుకోండి.

ఒక టీచర్ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లూకా 8:26–39లోని కథను చెప్పాలి లేదా చదవాలి. అపవిత్రాత్మలచేత పీడించబడిన ఒక వ్యక్తిని యేసు స్వస్థపర్చి ఆ విషయాన్ని అతని కుటుంబానికి మరియు స్నేహితులకు చెప్పడానికి అతన్ని పంపించిన కథ దానిలో ఉంది.



కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- దయ్యం పట్టిన వ్యక్తి యేసును చూడగానే ఏంచేశాడు? *(28 వచనం)*
- తన పేరు "సేన" అని అతడెందుకన్నాడు? *(30వ)*
- ఆ వ్యక్తిని వదిలిన అపవిత్రాత్మలు ఎక్కడికెళ్ళాయి? *(33వ)*
- పందులకేం జరిగింది? *(33వ)*
- అపవిత్రాత్మల నుండి విడుదల పొందిన ఆ వ్యక్తిని యేసు ఎక్కడికి పంపించాడు? *(39వ)*
- స్వస్థత పొందిన వ్యక్తిని ఏమి చేయమని యేసు చెప్పాడు? *(39వ)*



**ముఖ్యమైన గమనిక :** ఇతరులకు యేసును గూర్చి చెప్పడానికి చక్కని మార్గమేమిటంటే యేసు నీ జీవితంలో ఏం చేశాడో నీ స్వంత మాటలలో నీకు తోచినట్టుగా చెప్పడమే. ఏదైనా ఒక శుభవార్తను ఎలా చెప్తావో అంటే ఒక ప్రశస్తమైన ముత్యం దొరికితే ఎలా చెప్తావో అలా చెప్పాలి. యేసు అపవిత్రాత్మ నుండి స్వస్థపర్చి ఇంటికి పంపిన వ్యక్తి కథలోని ముఖ్య భాగాలను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో కలిసి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. కథలోని అన్ని భాగాలు ప్రదర్శించనవసరంలేదు.
- పిల్లలు నాటికను సిద్ధపర్చడానికి తోడ్పడుతూ మీ సమయం గడపండి. పెద్దపిల్లలు నాటికను తయారు చేయాలి.
- పెద్దపిల్లలు లేదా పెద్దవారు స్వస్థత పొందిన వ్యక్తి, అతని భార్య, మరియు కథకుని పాత్రలు ధరించాలి. కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో, ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.

**ఏ నాటికలోనైనా అన్ని పాత్రలు ధరించడానికి సరిపోయినంత మంది పిల్లలు లేకపోతే చుట్టు ప్రక్కల ఉన్న పిల్లల సహాయం తీసుకొండి. లేదా కథకుడే పాత్ర పేరు చెప్పి వారు చెప్పాల్సిన మాటలు చదవాలి.**

- చిన్న పిల్లల ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** లూకా 8:26–31 చదవాలి లేదా కథ చెప్పాలి. తర్వాత "స్వస్థత నొందిన వ్యక్తి ఏమంటున్నాడో వినండి" అనాలి.

**స్వస్థతనొందిన వ్యక్తి :** "నా కుటుంబ సభ్యులారా మరియు స్నేహితులారా నజరేయుడైన యేసు నా యెడల చేసిన గొప్ప కార్యాలు మీకు వివరించడానికి నేను వచ్చాను.

**కుటుంబం మరియు స్నేహితులు :** పరుగెత్తి వెళ్ళి అతని చుట్టూ చేరుతారు తలా ఒకమాట ఇలా అంటారు "అరే ఇతడు పూర్తిగా స్వస్థపడ్డాడు" బట్టలు సరిగ్గా వేసుకొన్నాడు. మామూలుగా మాట్లాడుతున్నాడు ఇలా ఇతన్ని ఎవరు మార్చారు?

**భార్య :** "ఏమండీ మీరిన్ని రోజులు పిచ్చిపట్టి సమాధులలో నివసించారు కదా, మిమ్మల్ని మీరు గాయపర్చుకొన్నారు కదా!"

**కుటుంబం మరియు స్నేహితులు :** "ఒక్కొక్కరు ఒక్కొక్కమాట అనాలి.

"నాన్నా ఏమయ్యింది?" "నిన్ను సేన అని పిలిచేవారు కదా – నీలో చాలా దయ్యాలుండేవి".

"మేము మళ్ళీ నిన్ను ఇలా చూస్తామనుకోలేదు" ఇన్ని రోజులు మేము నీ లోటు ననుభవించాం".

**స్వస్థపర్చబడిన వ్యక్తి :** నజరేయుడైన యేసు వచ్చి నాలోని దయ్యాలను వెళ్ళగొట్టాడు. అవి ఒక పెద్ద పందుల మందలో ప్రవేశించాయి. అప్పుడవి పరుగెత్తి ఒక శిఖరం పైనుండి సముద్రంలో దూకి మరణించాయి.

**భార్య :** నాకు యేసును చూడాలని ఉంది.


**స్వస్థ పర్చబడినవ్యక్తి :** ఆయన నా విషయంలో అద్భుతాలు చేశాడు. నాకాయనతోనే వెళ్ళాలని అనిపించింది కాని వీటన్నింటిని గూర్చి మరియు ఆయనను గూర్చి మీకు చెప్పడానికి ఆయన నన్ను మీ దగ్గరికి పంపించాడు. ఆయన మిమ్మల్ని కూడ ప్రేమిస్తున్నాడు.

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగాలి.

మన జీవితంలో యేసు చేసిన గొప్ప కార్యాలను గూర్చి మనం ఇతరులకు చెప్పగలిగిన విషయాలను ఉదాహరణలతో వివరించమని పిల్లలకు చెప్పండి.

వార్తా పత్రిక చదువుతున్న వ్యక్తి పటాన్ని చిత్రించండి. దానిని చూస్తూ గీయమని పిల్లలకు చెప్పండి.



- ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి.
- యేసు సాతాను శక్తులన్నింటినీ, అపవిత్రాత్మలను మరియు మరణాన్ని జయించాడన్న శుభవార్త మనం చెప్పాల్సివుందని ఆ పటం సూచిస్తుందని వివరించాలి.

రోమా 5:8 **కంఠస్థం చేయండి.**

**కవిత :** కీర్తన 8:1–5 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒకటి లేదా రెండు వచనాల చొప్పున కంఠతా చెప్పాలి.

యేసు ఇచ్చే రక్షణను గూర్చి మన కుటుంబానికి మరియు మన మిత్రులకు ఎలా చెప్పవచ్చో వివరిస్తూ పెద్ద పిల్లలు పాటలు లేదా కవితలు వ్రాయాలి.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా మమ్మల్ని ప్రేమించి చెడు నుండి మరియు మరణం నుండి మమ్మల్ని కాపాడినందుకు నీకు స్తోత్రాలు, పిల్లలకు అర్థమయ్యే విధంగా నిన్ను గూర్చి చెప్పడానికి మాకు సహాయంచేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net